రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం:

తేదీ: జనవరి 26, 2014

# గణతంత్ర దినోత్సవంపై కొన్ని ఆలోచనలు

**-శ్రీ అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

భారత దేశం ఈ రోజు 65వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకొంటున్నది. ఈ రోజున మనము మనకు ఒక సౌమ్యవాద రాజ్యాంగాన్ని సమర్పించుకోన్నాము. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, సంయుక్త పాలనా విధానం, మౌళిక హక్కుల సమూహము, స్వతంత్ర్య న్యాయవ్యవస్థచే న్యాయ విచారణ జరిపించే హక్కు రాజ్యాంగంలోని కొన్ని ముఖ్యాంశాలు.

ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని వాటిని అధిగమించేందుకు కావలసిన పటిమను అది ప్రదర్శించడంతో, మన ప్రజాస్వామ్యం బలమైన, చైతన్యవంతమైనదని నేను భావిస్తాను. భవిష్యత్తు కార్యక్రమాల ప్రణాళిక ప్రకారం నాకు కొన్ని చింతలు ఉన్నాయి. పేదరికం ఇంకా కూడా భారత సమాజం ఎదుర్కొంటున్న పెద్ద శాపం. ఇప్పటికీ మన జనాభాలో 30 శాతం మంది పేదరిక రేఖకు దిగువన నివసిస్తున్నారు. పేదలు గౌరవంగా బ్రతికే హక్కుకు నోచుకోవడము లేదు. ఉగ్రవాదం, తిరుగుబాటువాదులు భారత సార్వభౌమాధిపత్యానికి పెద్ద బెడద. ఉగ్రవాద బెడద బయట నుండి, లోపలి నుండి వస్తున్నది. ఈ విషయంపై మన జాగ్రత్తను ఏ మాత్రం సదలించలేము. దేశంలో రాజకీయ ప్రమాణాలు పెరగాలి. రాజకీయ అధికారాలు విపరీతం. రాజకీయలు నడిపించే వారి ప్రమాణాలు వారు పొందే రాజకీయ అధికారాలకు సరిపడే విధంగా ఉండేవారుగా ఉండాలి. తరుగుతున్న రాజకీయ ప్రమాణాలు పాలనా విధానాలపై ప్రభావం చూపుతున్నాయి. సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను తొలగించే విధమైన పాలనా విధానాలను మన దేశం ఇప్పుడు కోరుకొంటున్నది. దుష్పరిపాలన క్రిందనే దేశం సగటున 9% పెరగగలిగితే, రాజకీయ ప్రమాణాలు మెరుగుపడితే ఈ అభివృద్ధిక్రమం ఇంకెంత ఉండగలదు? భారత దేశం ఇంకా మానవత్వం కలిగిన సమాజంగాను, కరుణతో కూడిన సమాజంగా ఎదగాలి. స్త్రీలు, వెనుకబడిన తరగతుల వారికోసం పాటుపడాలనే ఆలోచన మనలో పెరగాలి. స్త్రీల పట్ల నేరపూరితంగా ప్రవర్తించడంవలన మన సమాజంపై ఒక మచ్చగా మిగిలింది. ఇవేగాక మరెన్నో సవాళ్లు ఇప్పుడు మన ముందున్నాయి. ఈ సవాళ్ళను అధిగమించేందుకు కావలసిన నిశ్చయంతో ముందుకు సాగుదాం.

✲ ✲ ✲ ✲ ✲